సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 18 : జిల్లాలోని మోడల్ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్లతో మంగళవారం ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లాలోని 9 స్కూళ్లలో సదుపాయాలు, ఉపాధ్యాయులకు ఉన్న అర్హత, పాఠశాలలో చదువుతో పాటు ఎక్స్‌ట్రా యాక్టివిటీస్ విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియపర్చాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయాలని, ఆత్మకూర్(ఎస్) మోడల్ స్కూల్ పనులు సరిగా జరుగడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఆరు మోడల్ స్కూళ్లను ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రేసింగ్‌లో సెలక్ట్ చేసినట్లు చెప్పారు. ఐదు సంవత్సరాల పాటు వాటి అభివృద్ధికి భారత ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా 22 జడ్పీ పాఠశాలలు మొదటి దశలో ఎంపికయ్యాయని, రెండో దశలో 9 పాఠశాలలను ఎంపిక చేసినట్లు తెలిపారు. వాటికి కూడా నిధులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఈఓ అశోక్, ప్లానింగ్ కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

సివిల్ వివాదాల పరిష్కారానికి కృషి చేయాలి : కలెక్టర్

సూర్యాపేట : ప్రభుత్వానికి కక్షిదారులకు మధ్యవర్తిగా ఉంటూ భూ సమస్యల పరిష్కారినికి చొరవ చూపాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఏజీపీకి సూచించారు. సూర్యాపేట సీనియర్, జూనియర్ సివిల్ కోర్టుల్లో నూతన ఏజీపీ(అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా) గా నియమితుడైన ఎండీ ఉఫీఉల్లా మంగళవారం కలెక్టర్‌ను మార్యాద పూర్వకంగా కలిశారు. ఆయన వెంట బార్ అసోసియేషన్ కార్యదర్శి డప్పు మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు సోమేశ్వర్ పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

● అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ● కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తరలి రావాలని పిలుపు

మద్దిరాలలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్

అర్వపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్

మఠంపల్లి, మార్చి 18 : ఈనెల 20వ తేదీన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూర్యాపేట జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, సీనియర్ నాయకుడు మన్నెం శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కోటానాయక్, ఇరిగెల వెంకట్‌రెడ్డి, కోలాహలం లక్ష్మీనరసింహరాజు, దాసరి విజయలక్ష్మి, వెంకటరమణ, లాలూనాయక్, పరాశరం అయ్యప్ప, పిండిప్రోలు రామచంద్రయ్య, మురళి, సురేశ్‌గౌడ్ ఉన్నారు.

నేరేడుచర్ల : కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

గరిడేపల్లిలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్

తిరుమలగిరిలో మాట్లాడుతున్న పార్టీ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి

కోదాడ రూరల్ : మండలంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేశ్ నాయుడు కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

గరిడేపల్లి : కేటీఆర్ పర్యటన విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం వారు పార్టీ సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కీత జ్యోతీరామారావు, మాశెట్టి శ్రీహరి, రాం సైదులు, జ్యోతి గురవయ్య, భాస్కర్, గాలి రామకృష్ణ, శోభన్ బాబు, విజయ్, సుధీర్, నాగశేఖర్ తదితరులున్నారు.

తిరుమలగిరి/తుంగతుర్తి/మద్దిరాల /అర్వపల్లి : సూర్యాపేటలో కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందర్‌రెడ్డి కోరారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సతీశ్‌కుమార్, జిల్లా నాయకులు దూపటి రవీందర్, నరోత్తంరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పానుగంటి నరింహారెడ్డి, షకీల్, పాషా, రవీందర్, యాకూబ్‌నాయక్, బర్ల వెంకన్న, కందుకూరి బాబు, కోటగిరి నరేశ్, దయా యాదవ్, నాగరాజు, మల్లయ్య, రమేశ్ పాల్గొన్నారు. తుంగతుర్తి నుంచి పార్టీ కార్యకర్తలు తరలి రావాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సీతయ్య పిలుపునిచ్చారు. జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మద్దిరాల బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ భూతం మల్లయ్య, మల్లాల నర్సయ్య ఉన్నారు. అర్వపల్లి మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ కేటీఆర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడగా మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మొరిశెట్టి ఉపేందర్, మన్నె లక్ష్మీనరసయ్యాదవ్, తాడూరి రాంకోటి, పొట్టేపాక సైదులు, వల్లపు గంగయ్య, వివిధ గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తెచ్చిన కరువుతో ఎండుతున్న పాలాలు : బీఆర్ఎస్

ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి, మార్చి 18 : కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కృత్రిమ కరువు వల్లే తుంగతుర్తి ప్రాంతంలో పంటలు ఎండుతున్నాయని మాజీ ఎంపీపీ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. తుంగతుర్తి గ్రామంలో ఎండిన పొలాలను మంగళవారం ఆయన పరిశీలించి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కేతి రెడ్డి గోపాల్‌రెడ్డి, దొంగరి శ్రీనివాస్, మండల నాయకులు, తునికి సాయిలు, గాజుల యాదగిరి, గోపగాని రమేశ్, రాములు, గుగులోతు రవి, కడారి దాసు, టౌన్ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్, గోపగాని వెంకన్న, లతీఫ్, విజయ్, భాస్కర్, భాస్కర్, కొమరయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి

కోదాడ, మార్చి 18 : ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో కృషిచేస్తానని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో మూడ్రోజులుగా సాగుతున్న విశ్రాంత ఉద్యోగుల రాష్ట్రస్థాయి క్రీడా సాహిత్య సాంస్కృతిక పోటీల విజేతలకు మంగళవారం బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్ డీఏలు, పీఆర్సీ సర్వీస్ రూల్స్, ప్రధానంగా హెల్త్‌కార్డులు సాధించేందుకు ప్రయత్నం చేస్తానన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రావేళ్ల సీతారామయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, వేనేపల్లి శ్రీనివాసరావు, చంద్రశేఖర్, ఉమా, సుదర్శన్‌రెడ్డి, బొల్లు రాంబాబు, జితేందర్‌రెడ్డి, తీగల నరేశ్, టి. వీరబాబు పాల్గొన్నారు.

కోదాడ : విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

సీపీఎస్ రద్దుకు కృషి : ఎమ్మెల్సీ

సూర్యాపేట రూరల్ : ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సీపీఎస్ రద్దుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేసి మొక్కు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, నాయకులు తీగల నరేశ్, కోటయ్య, వీర బాబు, శివశంకర్, తావురియా, మధుసూధన్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

మైసమ్మకు మాజీ మంత్రి పూజలు

ఆత్మకూర్.ఎస్, మార్చి 18 : మండల పరిధిలోని నెమ్మికల్‌లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బెల్లంకొండ యాదగిరి గౌడ్ నివాసంలో మంగళవారం నిర్వహించిన మైసమ్మ పండుగలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, జిల్లా గ్రంథాలయ జిల్లా వైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, బండారు రాజా, బొల్లె జానయ్య, పంతంగి వీరస్వామిగౌడ్, ప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుడు ఇమ్రాన్‌ఖాన్

పెన్‌పహాడ్‌లో అరెస్టు అయిన బీఆర్ఎస్వీ నాయకులు

అరెస్టులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరు : నవీన్‌కుమార్

నేరేడుచర్ల, మార్చి 18 : బీఆర్ఎస్ పార్టీ నాయకుల పోరాటాన్ని అరెస్టులతో ఆపలేరని, ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తామని బీఆర్ఎస్ పార్టీ నియోకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా పలువురు పట్టణ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. వారిలో కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగ నాగరాజు, మాజీ కౌన్సిలర్ సాయి, ఇంజమూరి రాజేశ్, మైనార్టీ నాయకులు హుస్సేన్, అప్సర్, భాషా తదితరులున్నారు.

పాలకవీడు పోలీసుస్టేషన్‌లో బీఆర్ఎస్వీ నాయకులు

పాలకవీడు : ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధం విధించడం నిరంకుశత్వం అని బీఆర్ఎస్ యువజన నాయకుడు పెరుమాళ్ల సతీశ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఓయూ అంశంపై ప్రభుత్వ చర్యను నిరసిస్తూ హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హనుమంతు, వీర బాబు, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఎస్‌కే ఇమ్రాన్ ఖాన్, నాయకులు ఆసిఫ్, నసీర్, రాహుల్, వంశీ, ప్రభు, హేమంత్‌లను పోలీసులు అరెస్టు చేశారు.

పెన్‌పహాడ్ : మండలంలో బీఆర్ఎస్వీ నాయకులు ఒగ్గు గోపి, దాసరి శ్రీనివాస్, రంగినేని శ్రీకాంత్, భూక్యా నాగేందర్, నవత్ శంకర్‌ను అరెస్ట్ చేశారు.

'పది' పరీక్షలకు సర్వం సిద్ధం : ఎంఈఓ

నేరేడుచర్ల, మార్చి 18 : ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ సత్యనారాయణ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేరేడుచర్ల, పాలకవీడు మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నందున పట్టణంలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జడ్పీహెచ్ఎస్‌లో 220 మంది, ప్రగతి ఇంగ్లీష్ మీడియంలో 197, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 163 మంది పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 9 :30 నుంచి 12 :30 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నందున సమయానికి ముందే పరీక్షా కేంద్రానికి హాజరు కావాలని కోరారు.

చలో పార్లమెంట్‌ను జయప్రదం చేయాలి : రాంబాబు

నేరేడుచర్ల, మార్చి 18 : ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమస్యలు, రవాణా రంగ పరిరక్షణ కోరుతూ తెలంగాణ వర్కర్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో మార్చి 24న చేపడుతున్న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాంబాబు పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం ట్రాన్స్‌పోర్ట్ కార్మికులను కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, పాటు శంభిరెడ్డి, శ్రీను, హుస్సేన్, జొన్నలగడ్డ వెంకన్న, ఏసు పాదం, శ్రీనివాసచారి ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై ఓపెన్ ఫోరం

ఆత్మకూర్.ఎస్, మార్చి 18 : ఉపాధి హామీ పథకం కింద 2023-24వ ఆర్థిక ఏడాదిలో మండలంలో చేసిన పనులపై స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సోషల్ ఆడిట్ ఓపెన్ ఫోరం మంగళవారం ముగిసింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులపై డీఆర్డీఓ అడిషనల్ పీడీ శిరీష సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూలీల సంఖ్యను పెంచాలని సూచించారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఆఫీసర్ ఆశారాణి, ఎస్‌పీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ ఖాసీం, ఏపీఓ ఈశ్వర్, ఎస్ఆర్పీ ప్రదీప్, టీఏలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

విద్యుత్ సమస్యలుంటే సమాచారం ఇవ్వండి : ఏఈ

నేరేడుచర్ల, మార్చి 18 : వరి కోతలు సాగుతున్న నేపథ్యంలో వ్యవసాయ క్షేత్రాల్లో ఎక్కడైనా విద్యుత్ లైన్లు కిందకు వేలాడుతూ కనపడితే సమాచారం ఇవ్వాలని ఏఈ పందరి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కోత మిషన్లతో పంటను కోయిస్తున్నందున మిషన్లకు కరెంటు వైర్లు తగిలే అవకాశం ఉన్నందున రైతులు గమనించి సమాచారం ఇస్తే ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి : నగేశ్

చింతలపాలెం : పరీక్ష సామగ్రి అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చింతలపాలెం, మార్చి 18 : విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీఆర్ఎస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ నగేశ్ రాథోడ్ అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు నక్కగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు తోట శ్రవణ్ మంగళవారం పరీక్ష సామగ్రిని అందించగా నగేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాయకులు నరేశ్, నాగరాజు, శేఖర్, గోపి, చెంచయ్య, బాబు పాల్గొన్నారు.

గరిడేపల్లి/మఠంపల్లి : మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సాయంతో పరీక్ష సామగ్రిని ఎంఈఓ, హెచ్ఎం పానుగోతు ఛత్రూనాయక్ అందించారు. మండలంలోని 8 జడ్పీహెచ్ఎస్‌లకు, కేజీబీవీ, మోడల్ స్కూళ్లకు పరీక్ష సామగ్రి అందించినట్లు పేర్కొన్నారు. మఠంపల్లి మండలంలోని బక్కమంతులగూడెం కేజీబీవీ పదో తరగతి విద్యార్థులకు మండలంలోని లాలితండాకు చెందిన మాలోతు ప్రేమ్‌కుమార్‌నాయక్, భూక్యా బాలూనాయక్ మంగళవారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు.

నోట్‌బుక్స్ పంపిణీ

సూర్యాపేటటౌన్ : పట్టణంలోని 11వ వార్డు రాయినిగూడెం ఎంపీఎన్ మెమోరియల్ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 65 మంది విద్యార్థులకు సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో అందించిన నోటుబుక్స్, టై, బెల్టులు, షూలు ఎంఈఓ శేషగాని శ్రీనివాస్‌గౌడ్ మంగళవారం పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం సిరగాని యాకయ్య, మాజీ సర్పంచ్ మల్లు నాగార్జున్‌రెడ్డి, సువెన్ బాధ్యులు రమేశ్, పీఎస్ఎన్ఆర్ మూర్తి, బగ్గ వెంకటరమణ, సైదులు, ఎస్ఎంసీ చైర్మన్ ఎల్గూరి వినోద పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం సేకరించాలి : అదనపు కలెక్టర్ రాంబాబు

సూర్యాపేట, మార్చి 18 : ఏప్రిల్ మొదటి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు ఆదేశించారు. కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు. యాసంగి ధాన్యాన్ని పకడ్బందీగా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. అంతర్‌రాష్ట్ర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. సమావేశంలో డీఎస్ఓ రాజేశ్వర్, సివిల్ సప్లయ్ డీఎం ప్రసాద్, డీఆర్‌డీఓ అప్పారావు, డీసీఓ పద్మ, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డీఎం బాపూజీ, మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ, ట్రాన్స్‌పోర్ట్ అధికారి సురేశ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకే యువ ఉత్సవ్

● యువజన క్రీడల జిల్లా అధికారి రాంచందర్‌నాయక్

యువ ఉత్సవ్‌ను ప్రారంభిస్తున్న రాంచందర్‌నాయక్

సూర్యాపేటటౌన్, మార్చి 18 : ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు యువజన క్రీడల జిల్లా అధికారి రాంచందర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన యువ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు నగదు బహుమతి అందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుక్క సుమీల, నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి జిల్లా అధికారి పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ దుర్మార్గపు చర్య : ఉప్పలయ్య

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఉప్పలయ్య

నాగారం, మార్చి 18 : ప్రజల పక్షాన అసెంబ్లీలో ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వరకు సస్పెన్షన్ విధించడం దుర్మార్గపు చర్య అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న సూర్యాపేటలో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయంతం చేయాలన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, కేశగాని అంజయ్య, చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, అశోక్, దోమల బాలమల్లు, యారాల నర్సింహారెడ్డి, కోట సోమలింగం, ఈదుల కిరణ్, చిప్పలపల్లి సోమయ్య, యాదగిరి, చిప్పలపల్లి రాములు, కన్నెబోయిన మల్లేశ్, అనిల్, శ్రీను, సోమయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే బీసీ బిల్లు : గోవర్ధన్

గరిడేపల్లి, మార్చి 18 : బీసీలకు విద్యా, ఉద్యోగం, రాజకీయాల్లో 42శాతం రిజర్వేషన్ కోసం ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే రెండు వేర్వేరు బిల్లులు ఆమోదం పొందాయని జాగృతి జిల్లా కోకన్వీనర్ కే.గోవర్ధన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందన్నారు. ఇది తెలంగాణ జాగృతి సాధించిన మరో విజయమని, బీసీల పక్షాన పోరాడిన ఎమ్మెల్సీ కవితకు ధన్యవాదాలు తెలిపారు.

మైహోమ్ సిమెంట్స్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

హుజూర్‌నగర్, మార్చి 18 : మేళ్లచెర్వు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 876లో పదెకరాల ప్రభుత్వ భూమిని ఫోర్జరీతో సేల్ డీడీ నిర్వహించి మైహోమ్ సిమెంట్స్ చైర్మన్ జూపల్లి రామేశ్వరావుకు రిజిస్ట్రేషన్‌కు సహకరించిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది కమతం నాగార్జున మంగళవారం ఆర్డీఓ శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని కార్యదర్శికి వినతి

తుంగతుర్తి, మార్చి 18 : మండలంలోని రావులపల్లి గ్రామంలో గల ప్రభుత్వ వాటర్ ప్లాంట్‌కు మరమ్మతులు చేయించాలని గ్రామ ప్రజలు మంగళవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పద్దతి స్వామి, కొమరపల్లి కోటయ్య, వాళ్ల లింగయ్య, చిలుకూరి సుధాకర్, సుందర్రావు, వెంకన్న పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి : సైదులు

మేళ్లచెర్వు, మార్చి 18 : గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టిపు సైదులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వారికి నెలల తరబడి జీతాలివ్వకుండా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఆయన వెంట ఎల్లయ్య, జాని ఉన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్ పంపిణీ

మునగాల, మార్చి 18 : మండల పరిధిలోని రేపాల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో టీబీ ముక్తభారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పీఓడీటీ అధికారి డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ వినయ్ 11 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్లు, బ్రూస్ ఎన్జీఓ ఫౌండేషన్ ఇచ్చిన వేరుశనగలు, బియ్యం, ఆయిల్ ప్యాకెట్లు అందించారు. భాస్కర్ రాజు, సునీత, ఫణీంద్ర, పద్మ, లింగయ్య పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ సమస్యలను పరిష్కరించాలి : వీరస్వామిగౌడ్

సూర్యాపేటటౌన్, మార్చి 18 : ఎల్ఆర్ఎస్ కోసం ప్రభుత్వం తెచ్చిన ఆన్‌లైన్ యాప్‌లో సమస్యలను పరిష్కరించాలని రియల్ ఎస్టేట్ వ్యాపార సంఘం జిల్లా అధ్యక్షుడు పంతంగి వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ పేమెంట్ చేసినా ఆన్‌లైన్ ప్రాసెస్ అని చూపుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు.

మైనర్‌పై పైశాచికం.. వ్యక్తికి 25 ఏండ్ల జైలు

సూర్యాపేటలీగల్/మోతె, మార్చి 18 : మైనర్ బాలికపై వికృత చర్యలకు పాల్పడి పైశాచిక ఆనందం పొందిన వ్యక్తికి జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం.శ్యామ్‌శ్రీ మంగళవారం 25 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ.20వేలు జరిమానా విధించారు. అదే విధంగా బాధితురాలికి రూ.5లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని ఆదేశించారు. వివరాలు ఇవి.. బాధితురాలి తల్లి తన బంధువు ఒకరు చనిపోవడంతో ఇద్దరు పిల్లలతో కలిసి 2023 మే 18న ఖమ్మం జిల్లా తిరుమలయిపాలెం మండలం కాకరవాయి గ్రామానికి వెళ్లింది. అదే గ్రామానికి చెందిన నల్లగట్టు లక్ష్మయ్య(42) బాధితురాలి తల్లికి దూరపు బంధువు అవుతాడు. 'నీకు ఇద్దరు పిల్లలు కదా పాపను నాకిస్తే ఇబ్బంది లేకుండా చూసుకుంటాన'ని చెప్పి ఆరేండ్ల బాలికను తన వెంట తీసుకెళ్లాడు. కొన్ని రోజుల తరువాత బాలిక తీవ్రమైన కడుపు నొప్పితో ఆహారం సరిగా తీసుకోక వాంతులు చేసుకునేది. దవాఖానలో చూపించ